
ఆంధ్రజ్యోతి



వనపర్తి
జిల్లా వార్తలు
బుధవారం 10 డిసెంబరు 2025

ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 30.0 । కనిష్ఠం : 16.0

మహిళామణులే కీలకం

- పంచాయతీ ఫలితాలను శాసించనున్న మహిళా ఓటర్లు
- ఉమ్మడి జిల్లాలో అన్ని చోట్ల వారి ఓట్లే అధికం



నాగర్‌కర్నూల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ పోరులో మహిళా ఓటర్లు ఉమ్మడి జిల్లాలో కీలక భూమిక పోషించనున్నారు. ఉమ్మడి జిల్లాలోని నారాయణపేట, గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అన్ని చోట్ల మహిళా ఓటర్ల సంఖ్యనే అధికంగా ఉండడం గమనార్హం.

పేట జిల్లాలో అత్యధికం

ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో ఐదు జిల్లాల్లో జరుగుతున్న

(మిగతా 6లో..)



చిన్నోనిపల్లిలో పిల్లర్లకు తడకలు కట్టి ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం

తడకల మధ్య పోలింగ్ కేంద్రం

- చిన్నోనిపల్లి పునరావాస కేంద్రంలో పరిస్థితి
- నలుగురు అభ్యర్థులు, మొత్తం 849 ఓట్లు

7

హత్య కేసులో ఐదుగురికి జీవిత ఖైదు

- రూ.5000 చొప్పున జరిమానా
- వివాహేతర సంబంధం నేపథ్యంలో ఘాతుకం
- వెల్లడించిన జోగులాంబ గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు

ఎన్నికలను బహిష్కరించినా స్పందన లేదు

- ఎర్రవల్లి తండా, ఎర్రవల్లి, గ్రామస్థుల ఆవేదన

7

ఇతర వర్గాలకు అవకాశం కల్పించాలి

- ఎస్టీ ఓటర్లు లేని 5 గ్రామ పంచాయతీలు
- ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన గ్రామస్థులు

1,620 టీఎంసీలు వచ్చినా

తప్పని కష్టాలు

- యాసంగిలో జూరాల కింద 26,924 ఎకరాలు మాత్రమే సాగు
- కుడికాలువ కింద15 వేలు, ఎడమ కాలువ కింద 11,924 ఎకరాలు



జూరాల ప్రాజెక్టు కింద యాసంగి సాగుకోసం పోసుకున్న వరినారు



నీటితో కళకళలాడుతున్న జూరాల జలాశయం

గద్వాల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ముందస్తుగా వర్షాలు కురవడంతో జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద చేరింది. ప్రాజెక్టు నుంచి 1,620 టీఎంసీల నీరు శ్రీశైలం ప్రాజెక్టు వైపు పరుగులు పెట్టాయి. కానీ యాసంగి సాగుకు నీరు వదిలేందుకు అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. చివరకు ఈ నెల 3వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన స్టేట్ లెవల్ మీటింగ్‌లో జూరాల కింద 26,924ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ పరిస్థితికి కారణం ఏడాదికేడాది పూడికతో 11టీఎంసీల నుంచి 9టీఎంసీలకు నిల్వ సామర్థ్యం పడిపోయింది. దీంతో అధికారులు ప్రాజెక్టు కింద పూర్తిస్థాయిలో రబీలో సాగునీరు ఇవ్వలేకపోతున్నారు.

వారబందీ పద్ధతిలో నీటి విడుదల..

జూరాల ప్రాజెక్టు కింద 26,924 ఎకరాలకు ఆరుతడి పంటలకు మాత్రమే సాగునీరు అందించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో 9.11 టీఎంసీలు ఉండగా ఇందులో కాలువలకు విడుదల చేయడానికి 5.40 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. కర్ణాటకలోని నారాయణపూర్ ప్రాజెక్టు కింద వారబందీ పద్ధతిని అవలంబిస్తుండటంతో సీపేజ్ వాటర్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. దీంతో కుడికాలువ కింద గద్వాల మండలంలోని డీ-31 (బసల్ చెరువు గ్రామం) వరకు 15వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. అదేవిధంగా ఎడమ కాలువ పరిధి ఆత్మకూర్ మండలంలోని రామన్‌పాడ్ డ్యామ్ వరకు 11,924 ఎకరాలకు సాగు నీరు అందించాలని స్టేట్ లెవల్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నారు. గతేడాది పడిన ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని తక్కువ పరిధికి మాత్రమే సాగునీరు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా అధికారులు వారబందీ పద్ధతిలో ఏప్రిల్ 15వ తేదీ వరకు నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

నెట్టంపాడు కింద 22,800ఎకరాలకు..

నెట్టంపాడు ప్రాజెక్టు కింద 22,800 ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. ఇందులో ఎడమ కాలువ కింద 5వేల ఎకరాలు, కుడికాలువ కింద 10వేల ఎకరాలు, గుడ్డెందొడ్డి రిజర్వాయర్ కింద 4,800 ఎకరాలు, ముచ్చోనిపల్లి రిజర్వాయర్ పరిధిలో 3వేల ఎకరాలకు సాగు నీరు అందించాలని స్టేట్ లెవల్ మీటింగ్‌లో నిర్ణయించారు. మూడు రోజుల కింద వరకు నెట్టంపాడు ప్రాజెక్టు జూరాల ప్రాజెక్టు నుంచి ఒక పంపు ద్వారా ఎత్తిపోశారు. కర్ణాటక ప్రాజెక్టుల నుంచి వచ్చే ప్రతీ నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేందుకు జూరాల ఫుల్ లెవల్ ఉంటే నెట్టంపాడు ప్రాజెక్టు మోటార్‌ను ఆన్‌చేసి ఎత్తిపోస్తున్నారు. దీని వలన నీటిని కిందికి వదిలే అవకాశం ఉండదు.

ఆర్డీఎస్ కింద క్రాప్ హాలిడే..!

ఆర్డీఎస్ కింద క్రాప్ హాలిడే ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. తుంగభద్ర డ్యామ్ గేట్ల మరమ్మతుల కారణంగా ముందస్తు రబీ పంటలకు జనవరి వరకు మాత్రమే సాగునీరు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మిరప, మొక్క జొన్న, ఇతర పంటలు చివరి దశలో ఉన్నాయి. అవి పూర్తి కాగానే నీటి విడుదలను నిలిపివేయనున్నట్లు తెలుస్తోంది. వాస్తవంగా 5టీఎంసీల నీటి వాటా ఉన్నప్పటికీ గేట్ల మరమ్మతులు, ఇతర ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధికారులు ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

తెలంగాణ స్ఫూర్తి తరతరాల పాటు వికసించాలి

- కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ
- జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడీ



నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలో జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్‌గోపిడీ, అధికారులు

నాగర్‌కర్నూల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్ఫూర్తి తరతరాల పాటు వికసించాలని జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడీ అన్నారు. సమీకృత జిల్లా కార్యాయాల సముదాయంలో మంగళవారం తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయంలతో కలిసి జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్‌గోపిడీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌లల్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం శుభ పరిణామమన్నారు. తెలంగాణ అస్తిత్వం, ఆత్మ గౌరవం, సాంస్కృతిక వారసత్వానికి తెలంగాణ తల్లి విగ్ర హం ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు ఎలా వేయాలి సారూ?

- పోలింగ్ కేంద్రాల్లో కనిపించని ప్రత్యేక ఏర్పాట్లు
- దివ్యాంగులు, వయోవృద్ధులకు తప్పని కష్టాలు
- రేపు పంచాయతీ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్

7

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదీన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 22-12-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఫ్లాట్ నం.7-10-107,1వ అంతసు,రాజీవ్ మార్గ్,గద్వాల్,గద్వాల్ జిల్లా-509125.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
GIEJAPJ2503080003	SUDARSHAN SANDEPOGU	GIEJAPJ2506230017	K JAYAMMA
GIEJAPJ2503080009	HARIJANA ANJANEYULY	GIEJAPJ2503250006	E PARAMESH GOUD

వేలం తేది: 22-12-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,డి.నం.2-2D6,ఫ్లాట్ నం.1920,2వ అంతసు,తెలంగాణ చౌరస్తా,ప్రశాంత్ రెసిడెన్సీ మెడ్రస్ స్కూల్‌ప్రక్కన రోడ్,మహబూబ్‌నగర్-509001.మహబూబ్‌నగర్‌జిల్లా

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MBBNRRE2503060001	M THIRUPATAMMA	JADRLIP2503220001	SHEKHARTHOKALA
MBBNRPJ2506130011	MD MOIN	MHBNRPJ2506260003	T Mallesh

వేలం తేది: 22-12-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఫ్లాట్ నం.15-325,2వ అంతసు, SSV వేదనిలయం, R&B గెస్ట్ హౌస్‌దగ్గర,మెయిన్‌రోడ్,నాగర్ కర్నూల్,నాగర్ కర్నూల్ జిల్లా-509209.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
GNKRLPJ2506230005	RAJESHWARY KALMOORI		

వేలం తేది: 22-12-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఫ్లాట్ నం.1-6-631A,1వ అంతసు,హైదరాబాద్ రోడ్,నారాయణపేట,నారాయణపేట జిల్లా-509210.నారాయణపేటజిల్లా

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
NARAPPJ2506140002	KARUNAKAR N		

వేలం తేది: 22-12-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఫ్లాట్ నం.34 147,1st FLOOR ,High School Road,WANAPARTHY,WANAPARTHY DIS 509103

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
WANAPPJ2506090011	THAPPETA RAMUDU	WANAPPJ2506200009	RAVI KUMAR REDDY BUJALA
WANAPPJ2506110004	PORLLA RAGHAVENDRA	WANAPPJ2503220005	PUTTA MAHESH
		WANAPPJ2506260005	DASU APRNA

వేలం తేది: 20-12-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం. 5-1&5-2, 1 వ అంతస్తు, దుర్గానగర్ కాలనీ,దిల్‌సుఖ్‌నగర్,జిల్లారంగారెడ్డి,తెలంగాణ

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
SHADNPJ2506120009	NARSAGALLA MAHENDER		
SHADNPJ2506140014	CINGAPAGA YADAIAH		

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ మధుసూధన్‌ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 10.12.2025 — సం/- అధీకృత అధికారి
స్థలం: మహబూబ్‌నగర్ — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఎన్నికలకు విఘాతం కలిగిస్తే చర్యలు

- ఎస్పీ సంగ్రామ్‌సింగ్‌జీ పాటిల్

కల్వకుర్తి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నాగర్ కర్నూల్ ఎస్పీ సంగ్రామ్‌సింగ్‌జీ పాటిల్ హెచ్చరించారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా మంగళవారం ఆయన నాగర్‌కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి, వెల్దండ, వంగూరు, ఊర్కొండ పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై సూచనలు చేశారు. ఆయన వెంట కల్వకుర్తి సీఐ బీ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి, డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా చికెన్ సెంటర్స్ అసోసియేషన్
నేటి చికెన్ ధరలు

ఫామ్ లైవ్	: 141.00
హోల్ సేల్	: 149.00
డ్రెస్డ్	: 254.00
స్కిన్ లెస్	: 277.00

తొలివిడత ఎన్నికలకు ఏర్పాట్లు



ఎన్నికల సామగ్రిని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

కల్వకుర్తి/గద్వాల/వనపర్తి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచారం ముగిసింది. ఇక ఎన్నికలే మిగలడంతో సంబంధిత అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని కల్వకుర్తి, వెల్దండ, వంగూరు, ఊర్కొండ మండలాల్లో ఈ నెల 11న ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. బ్యాలెట్ బాక్సులను బుధవారం 8 గంటలకు పంపిణీ చేసేందుకు ఆయా ఎంపీడీవో కార్యాలయాల వద్ద అధికారులు కౌంటర్లు సిద్ధం చేశారు. పోలింగ్ సిబ్బందికి భోజనాలు, ఇతర ఏర్పాట్ల కోసం కావాల్సిన వసతులు సమకూరుస్తున్నారు. కల్వకుర్తి మండలంలో 24 గ్రామపంచాయతీలకు గాను 21, వెల్దండ మండలాల్లో 32 జీపీలకు గాను 28, వంగూరు 27 జీపీలకు గాను 26, ఊర్కొండ మండలంలో 16 జీపీలకు గాను 14 గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు, వార్డు స్థానాలకు పోలింగ్ జరగ నుందని ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు. బుధవారం ఉదయం బూతుల వారీగా పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులను, పోలింగ్ సామగ్రిని తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా రవాణా సౌకర్యం ఏర్పాటు చేశారు. కల్వకుర్తి మండలంలో 500 మంది సిబ్బంది పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

ఏకగ్రీవమైన సర్పంచ్‌లు

కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని జీపీలకు సర్పంచ్‌లు ఏకగ్రీవమయ్యారు. రఘుపతిపేట సర్పంచ్‌గా గుండాల గణేష్, వెంకటాపూర్ సర్పంచ్‌గా ఇస్లావత్ లక్ష్మీ, జీడిపల్లి సర్పంచ్‌గా భీమ్లానాయక్ ఏకగ్రీవమయ్యాయి. వెల్దండ మండలంలో చౌదరిపల్లి సర్పంచ్‌గా సుంకి రెడ్డి కృష్ణారెడ్డి, కంటోనిపల్లి సర్పంచ్‌గా మమత, కేస్లీతండా సర్పంచ్‌గా శ్రీనివాసులు, బండోనిపల్లి సర్పంచ్‌గా సంగీత ఏకగ్రీవమయ్యారు. వంగూరు మండలం ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో సర్పంచ్‌గా వెంకటయ్య, వార్డు సభ్యులు ఏకగ్రీవ మయ్యారు. ఊర్కొండ మండలంలో రాంరెడ్డి పల్లి సర్పంచ్‌గా ఆలివేల, గుండ్లగుంటపల్లి సర్పంచ్‌గా రమేష్‌నాయక్‌లు ఏకగ్రీవం ఎన్నికయ్యారు.

పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి..

గద్వాల జిల్లాలో పంచాయతీ ఎన్నికల మొదటి విడత ప్రచార పర్వం మంగళవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. మొదటి విడతలో గద్వాల, ధరూర్, కేటీదొడ్డి, గట్టు మండలాల్లోని 106 పంచాయతీలు, 974 వార్డులలో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందులో 15గ్రామ పంచాయతీలు 361 వార్డులు ఏకగ్రీం అయ్యాయి. మిగిలిన 91 గ్రామ పంచాయతీలు 613వార్డులలో ఎన్నికలు జరగనున్నాయి. 100మంది సర్పంచు అభ్యర్థులు, 1,425మంది వార్డు సభ్యులు పోటీ పడుతున్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి అభ్యర్థుల తరుపున ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. సాయంత్రం ప్రచారం ముగియడంతో వాళ్లు పోల్‌మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టారు. ఓటర్లను ఆకర్షించేందుకు వివిధ పద్ధతులలో తాయిలాలు అందిస్తున్నారు.

వనపర్తి జిల్లాలో మొదటి విడతలో 87 గ్రామ పంచాయతీలకు గాను ఐదు గ్రామ పంచాయతీలు, 104 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. 82 జీపీలకు 287 సర్పంచ్ అభ్యర్థులు, 675 వార్డులకు 1,716 బరిలో ఉన్నారు.

గ్రామాలు ఖాళీ చేయిస్తే!

- ఉదండాపూర్ రిజర్వాయర్‌లో రెండు ముంపు గ్రామాలు
- పునరావాస కేంద్రానికి తరలిస్తే ఎక్కడి నుంచి పాలన?

7

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట : 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తాం



వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లాలో మొదటి విడత ఎన్నికలకు పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్, జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై వీసీ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి వీసీలో మాట్లాడిన కలెక్టర్ ఆరు మండలాల్లో కొనసాగే మొదటి విడ త గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని వివరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో సమస్యలు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుందని వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇచ్చామని వివరించారు. వీసీలో జిల్లా వ్యయపరిశీలకుడు భీమ్లానాయక్, డీపీవో శ్రీరాములు, ఎన్నికల నోడల్ అధికారులు భాస్కర్, సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుల వీరంగం

- కత్తితో ఒకరిపై ఒకరు దాడి
- ఒకరి పరిస్థితి విషమం

6



చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

బహిరంగ ప్రకటన

ICICI Bank
నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో డిసెంబర్ 20, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఒకవేళ రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదిలాబాద్-రాజీవ్ నగర్	
664857015037	సయ్యద్ ఫయాజుద్దీన్
శాఖ పేరు: ఆరేపేట	
220062000253	జి. రాజేందర్
220062001078	మంగలిపల్లి లలిత
220062001786	పిట్టల విజయ్
220062001826	అజ్మీర లక్ష్మి
శాఖ పేరు: ఆర్మూర్	
069557000067	మహ్మద్ ముజమ్మిలుద్దీన్
069557000106	పానుగంటి భాస్కర్
శాఖ పేరు: బోయిన్‌పల్లి	
761262002043	పంజాలమోని శివకుమార్
శాఖ పేరు: బండ్లంపేట	
220162001642	మంద లక్ష్మి
శాఖ పేరు: చౌటుప్పల్	
756262000817	గోగు శ్రీవిద్య
756262000586	పోలిపురం మహేందర్ రెడ్డి
756262000323	పోలిపురం మహేందర్ రెడ్డి
756262000847	సురేష్ మునుకుంట్ల
శాఖ పేరు: దేశెట్టికాయల	
221862002660	తిప్పరాజు పరమేష్
శాఖ పేరు: ధారూర్	
220362000729	భూపతి తిరుపతి
శాఖ పేరు: గద్వాల్	
092062013127	నరేష్ నరేష్
092062014742	చిట్టెమ్మ చిట్టెమ్మ
శాఖ పేరు: ఘట్‌కేసర్	
179362007076	శివశంకర్ పిండి
శాఖ పేరు: గోదావరిఖని	
068257000112	శ్రీనివాస్ చిన్నంశెట్టి
శాఖ పేరు: గుడిపల్లి	
221962000468	జాజల లక్ష్మయ్య
శాఖ పేరు: హుజూరాబాద్, తెలంగాణ	
362962006346	లలిత మోతం
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
754057000025	శీలం రాజశేఖర్
శాఖ పేరు: హైదరాబాద్-చాంద్రాయణగుట్ట	
752657000022	మహ్మద్ జమీల్
శాఖ పేరు: హైదరాబాద్-ఎల్.బి.నగర్	
131462003643	ఫణి సుగుణ
శాఖ పేరు: హైదరాబాద్-మోతీనగర్	
236657000159	వెంకటేష్ అబ్బాడ
శాఖ పేరు: హైదరాబాద్-సాగర్ సొసైటీ	
469757000013	కల్ప పులి
శాఖ పేరు: హైదరాబాద్-సైనిక్‌పురి	
232157000066	అమిత్ సింగ్
శాఖ పేరు: హైదరాబాద్-సరూర్‌నగర్	
486457000033	ఆర్. ప్రశాంత్
శాఖ పేరు: హైదరాబాద్-శివం రోడ్	
236262001567	బొల్లెద్దు శ్రావణ్ కుమార్
శాఖ పేరు: హైదరాబాద్-తిలక్ రోడ్	
453457000012	నిఖిల్ ఎం. షా
శాఖ పేరు: హైదరాబాద్-అబిడ్స్	
041057000137	బోయ రంగస్వామి
041057000138	బోయ రంగస్వామి
శాఖ పేరు: హైదరాబాద్-అల్వాల్	
111762002105	మహేంద్రకుమార్ ముదిరాజ

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: హైదరాబాద్-అమీర్‌పేట్	
111362004428	జి. సంగీత
శాఖ పేరు: హైదరాబాద్-హస్తినాపూర్	
386657000067	ఉద్దిగుల రవి
శాఖ పేరు: హైదరాబాద్-కళ్యాణ్ నగర్	
111162003137	కృష్ణ కారుణ్య మాదినేని
శాఖ పేరు: హైదరాబాద్-కావూరి హిల్స్	
112062003140	గజ్జల భాస్కర్ రెడ్డి
112057000182	అవినాష్ నర్ర
శాఖ పేరు: హైదరాబాద్-నల్లకుంట	
037057000081	ఇజ్జగిరి జ్యోతిబస్
శాఖ పేరు: హైదరాబాద్-సంతోష్ నగర్	
103557000056	నిమ్మ రుత్విక్ రెడ్డి
103557000063	నిమ్మ రుత్విక్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్-శేరిలింగంపల్లి	
131762003292	ఆసిఫ్ పాషా సయ్యద్
శాఖ పేరు: జగిత్యాల	
280862004539	బోయిని నితీష్
280862009205	ఒడ్నాల తిరుపతి
శాఖ పేరు: జమ్మికుంట	
412762004490	కరుపాకల తిరుపతి
శాఖ పేరు: ఖమ్మం-గాంధీ చౌక్	
130862006282	ధనియాకుల నాగేశ్వరరావు
శాఖ పేరు: కోటవమలి పల్లి	
222262000532	గొల్ల అంజనేయులు
శాఖ పేరు: కొరపల్లి	
220662000456	కొప్పుల రామకృష్ణ
220657000021	పానుగంటి రాజేందర్
శాఖ పేరు: కోరుట్ల	
775557000071	ఆకుల మల్లికార్జున్
775557000163	ముక్కెర అనిరుధ్
775557000190	ముక్కెర అనిరుధ్
775562000767	బల్లె సుమన్
శాఖ పేరు: లక్ష్మీ నగర్	
223162000802	మంగలి అంజయ్య
223162000715	కుర్మ వీరారెడ్డి
శాఖ పేరు: మాదాపూర్	
220762000531	వానతడపుల శేఖర్
220762000817	ముక్కెర సుమలత
220762001109	మామిడి రాజేందర్
శాఖ పేరు: మహబూబ్‌నగర్	
068962032138	చంద్రకిరణ్ గౌడ్ కాటం
శాఖ పేరు: మంచిర్యాల	
061857000104	ఖురేషి ఖలీక్ ఖురి
శాఖ పేరు: మణికొండ, తెలంగాణ	
322257000039	మహ్మద్ ముబ్బాసిర్ అహ్మద్
322257000189	మహ్మద్ ముబ్బాసిర్ అహ్మద్
శాఖ పేరు: [illegible]	
222162000175	మధుసూదన్ రెడ్డి కె.
శాఖ పేరు: మెదక్	
069062020655	శ్రీనివాస్ రద్దు
069062021007	లక్ష్మణ్ బానోత్
069062025376	మూడోత్ గోవింద్
శాఖ పేరు: మేడ్చల్	
279862002197	పాయల్ సాహు

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ముధోల్-ఆంధ్రప్రదేశ్	
204562006746	అంకంవార్ సుదర్శన్
204562003336	గైక్వాడ్ మల్లు
204562003796	అనుకులోల్ల లక్ష్మీబాయి
శాఖ పేరు: మైదారం	
220962000989	కొమిరిశెట్టి లక్ష్మణ్
శాఖ పేరు: నకిరేకల్	
380062002522	ఉగ్గె పైదులు
శాఖ పేరు: నందిగ్రామ్	
223262001041	కొమ్మన అమర్
శాఖ పేరు: నర్సంపేట	
092162038436	రాజా ముత్యం
శాఖ పేరు: నస్పూర్-సిసిసి క్రాస్‌రోడ్	
802862000069	దురిశెట్టి సాయి ప్రశాంత్
శాఖ పేరు: నిజామాబాద్	
653162007828	షహానాజ్ బేగం
శాఖ పేరు: పెద్దూర్	
221062001082	కొత్తం మహిపాల్
శాఖ పేరు: కుత్బుల్లాపూర్	
130457000055	పులిమద్ది రాజేశ్వరి
శాఖ పేరు: కుత్బుల్లాపూర్-కొంపల్లి	
180757000103	అల్లు కృతి
శాఖ పేరు: రామచంద్రాపురం-మెదక్	
279562002107	పల్లోళ్ళ జయదేవ్
శాఖ పేరు: రామంతాపూర్	
223462000619	కర్రోళ్ళ బాల్‌రాజు
శాఖ పేరు: రామచంద్రాపురం	
221562000699	కావలి నవీన్
శాఖ పేరు: సిద్దిపేట	
069162023247	దుంపటి కృష్ణాచారి
069157000030	సయ్యద్ ఖాజా అమీనుద్దీన్
069162021720	సయ్యద్ ఖాజా అమీనుద్దీన్
069162023591	సయ్యద్ ఖాజా అమీనుద్దీన్
069162023398	సయ్యద్ ఖాజా అమీనుద్దీన్
069162023424	మస్కే విజయలక్ష్మి
069157000143	అంబరి కిరణ్
శాఖ పేరు: సిద్దిపేట-మెదక్ రోడ్	
753657000059	మహ్మద్ జావీద్ పాషా
శాఖ పేరు: సింగాపూర్	
221162001212	ఎం.డి.ఖాఫీరుద్దీన్
శాఖ పేరు: సిరిసిల్ల, తెలంగాణ	
363262008586	మారెడి నరసయ్య
శాఖ పేరు: సూర్యాపేట్	
280762009566	ఆదికొండ యాదగిరి
శాఖ పేరు: తాండూర్	
379862008815	మహ్మద్ గౌస్
379857000110	బి. సాయి కళ్యాణ్
శాఖ పేరు: వికారాబాద్	
395857000143	శ్రీ సాయిదత్త ఏజెన్సీస్
395862003659	సోమయ్య సోమయ్య
395862003861	ఎడిగె పురుషోత్తం
శాఖ పేరు: వనపర్తి	
131162018138	కొమిరి సుదర్శన్ నాయుడు
శాఖ పేరు: జహీరాబాద్	
083662016834	జి. పసన్న లక్ష్మి
శాఖ పేరు: బెంగళూర్ - హెబ్బాల్	
318062000310	శశికళ వై.
శాఖ పేరు: కర్నూల్	
027962018620	ఎస్. పెద్ద సంజీవ నాయుడు

తేది : 10.12.2025
ప్రదేశం: హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, హన్మకొండ, పెద్దపల్లి, మెదక్, కరీంనగర్, జగిత్యాల, వరంగల్, జోగులాంబ (గద్వాల్), ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, రాజన్న (సిరిసిల్ల), సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట, భద్రాద్రి (కొత్తగూడెం), ఖమ్మం

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

నవోదయ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

» జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్‌రావు



బిజినేపల్లిలో శిక్షణకు హాజరైన ఉమ్మడి జిల్లా నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహణ అధికారులు

బిజినేపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశం పొందేందుకు ఈనెల 13న ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల మధ్య ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని పరీక్ష నిర్వహణ కేంద్రాల పర్యవేక్షకులు, కేంద్ర స్థాయి పరిశీలకులకు జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్‌రావు ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం పరీక్ష నిర్వాహకులకు నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్ అధ్యక్షతన శిక్షణ నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 29 పరీక్ష కేంద్రాల్లో 7,115 మంది విద్యార్థులు పరీక్ష రాయనుండగా, వారిలో 1,332 మంది తెలుగు, 5,808 మంది ఇంగ్లిష్, 16 మంది హిందీ, నలుగురు ఉర్దూ, నలుగురు కన్నడ భాషల్లో పరీక్ష రాసేందుకు దరఖాస్తుల్లో పేర్కొన్నట్లు తెలిపారు. ఆయా జిల్లా కలెక్టర్ల ఆదేశాలతో పోలీసు అధికారుల బందోబస్తు, వైద్యాధికారుల వైద్య సదుపాయాలు, రెవెన్యూ అధికారుల తనిఖీలతో పరీక్షను సజావుగా నిర్వహించాలని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆరు పరీక్ష కేంద్రాల్లో 1,432, నాగర్‌కర్నూల్ జిల్లాలో పది కేంద్రాల్లో 2,249, గద్వాల జిల్లాలోని నాలుగు కేంద్రాల్లో 997, వనపర్తి జిల్లాలో ఐదు పరీక్ష కేంద్రాల్లో 1,099, నారాయణపేట జిల్లా కేంద్రంలోని రెండు కేంద్రాల్లో 609, కొడంగల్‌లోని ఒక పరీక్ష కేంద్రంలో 146, షాద్‌నగర్‌లోని కేంద్రంలో 345 మంది విద్యార్థులు హాజరవనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ జానకి రాములు, భాస్కరాచారి, పరీక్ష కేంద్రాల సీఎస్‌లు, సీఎల్‌వోలు పాల్గొన్నారు.

ముళ్ల పొదల్లో వృద్ధుడు..

» కాపాడిన స్థానికులు, పోలీసులు



కుటుంబ సభ్యులతో వృద్ధుడు బాలయ్య

జడ్చర్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ముళ్ల పొదల్లో అచేతనంగా ఓ వృద్ధుడు పడి ఉన్నాడని సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, కుటుంబ సభ్యుల చెంతకు చేర్చి మానవత్వం చాటుకున్న ఘటన మంగళవారం మహబూబ్‌నగర్ జడ్చర్ల ఏరియా ఆసుపత్రి సమీపంలో చోటుచేసుకుంది. కోయిలకొండ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వృద్ధుడు బాలయ్య జడ్చర్ల ఏరియా ఆసుపత్రి సమీపంలో ముళ్ల పొదలలో పడి ఉన్నాడు. అటుగా వెళ్తున్న కొందరు గమనించి, వెంటనే పొదలలో నుంచి బయటికి తీసుకొచ్చారు. నీరసంగా ఉన్న అతడికి భోజనం పెట్టించారు. సమాచారాన్ని పోలీసులకు చేరవేశారు. పోలీసులు విచారణ చేపట్టగా, తన పేరు బాలయ్య, కోయిలకొండ మండలం రాంపూర్ అని తెలిపాడు. దీంతో ఆయన కుమారుడుకు ఫోన్ చేశారు. తన తండ్రి మతిస్థిమితం లేక అప్పుడప్పుడు వెళ్లి పోతాడని, అతడి కోసం సోమవారం నుంచి వెతుకుతున్నట్లు బాలయ్య కుమారుడు పోలీసులకు వివరించాడు. దీంతో ఓ వాహనంలో బాలయ్యను రాంపూర్‌కు పంపించారు. తప్పిపోయిన తన తండ్రి బాలయ్య ఇంటికి చేరడంతో కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

షెడ్డులోకి దూసుకెళ్లిన ట్రాక్టరు

» ఇద్దరికి గాయాలు



ట్రాక్టర్ ఢీకొనడంతో ధ్వంసమైన షెడ్డు

అలంపూరుచౌరస్తా, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా, ఉండవల్లి మండలంలోని కలుగొట్ల శివారులో బండల లోడ్‌తో వస్తున్న ఓ ట్రాక్టర్ ప్రమాదవశాత్తు షెడ్డులోకి దూసుకెళ్లింది. వివరాల్లోకి వెళితే.. ఆంధ్రప్రదేశ్‌లోని బేతంచర్లకు చెందిన మద్దిలేటి, మధు ట్రాక్టరులో బండలు లోడుతో అయిజ మండలంలోని వెంకటాపూరం పరిసరాలలో విక్రయించేందుకు బయలుదేరారు. మంగళవారం తెల్లవారుజామున అలంపూరుచౌరస్తా పోతులపాడు స్టేజీ మధ్య ఉన్న బాయిల్డ్ రైస్‌మిల్లు వద్ద ట్రాక్టరు టైరు పగిలిపోయింది. దీంతో ఎడమవైపు దూసుకెళ్తూ షెడ్డులోకి వెళ్లింది. షెడ్డు మొత్తం ధ్వంసం కాగా, ట్రాక్టరుపై ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి.

హక్కులను ఉల్లంఘిస్తే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

» జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర



మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర

మహబూబ్‌నగర్ న్యూటౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మానవ హక్కుల ఉల్లంఘనకు గురైతే బాధితులు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యా యాధికారి ఇందిర పిలుపునిచ్చారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయాధికారి ఆదేశాల మేరకు మానవహక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో స్టేట్‌హోమ్, బీసీస్టడీ సర్కిల్‌లో మంగళవారం విద్యార్థులకు మానవ హక్కుల ప్రాముఖ్యత, కొత్త సవాళ్లు అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ వ్యక్తికి గౌరవంతో జీవించే హక్కు, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం మౌలిక హక్కులు రాజ్యాంగం ద్వారా పరిరక్షించబడుతాయని వివరించారు. మానవ హక్కుల రంగంలో ఎదురవుతున్న కొత్త సవాళ్లపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ వేధిం పులు, ట్రాఫికింగ్, బాలల దుర్వినియోగం, గృహహింస, లింగవివక్ష, మానసిక ఆరోగ్య సమస్యలు, సామాజిక అసమానతులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు, అట్టడుగు వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇతర అంశాలను వివరించారు. సకాలంలో ఫిర్యాదు చేసి న్యాయ సహాయం పొందాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని భవిత సెంటర్‌ను సందర్శించారు.

మొరాయిస్తున్న పాతఫోన్లు

ఇబ్బందులు పడుతున్న అంగన్‌వాడీ టీచర్లు



వనపర్తి మండలం మెంటపల్లిలో సొంత ఫోన్‌లో చిన్నారుల వివరాలు యాప్‌లో నమోదు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్

» సర్వర్ సమస్యతో వివరాల నమోదుకు అంతరాయం

» సొంత ఫోన్లలో నమోదు చేస్తున్న కొందరు టీచర్లు

వనపర్తిరూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో అంగన్‌వాడీ టీచర్లు లబ్ధిదారులకు అందించే సరుకులు పక్కదారి పట్టకుండా స్మార్ట్‌ఫోన్‌తో పాటు సిమ్ కార్డులు అందించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే స్టోరేజ్ తక్కువగా ఉన్న 4జీ మొబైల్స్ ఇవ్వడంతో క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురవుతున్నాయి. పౌష్టికాహారాన్ని ముఖచిత్ర హాజరు ఆధారంగా పంపిణీ చేయాల్సి ఉంటుందని, దీనిలో భాగంగా ఎన్‌ఎస్‌టీఎస్ పోర్టల్‌లో వివరాలు పొందుపరచాలి. కేంద్రాల్లో రోజూ హాజరైన చిన్నారుల ఫొటోలతో పాటు మధ్యాహ్న భోజనం చేసే సమయంలో ఫొటో తీసి యాప్‌లో నమోదు చేయాలి. కానీ టీచర్లకు ఇచ్చిన మొబైల్స్ సక్రమంగా పని చేయకపోవడం, ఆయా ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్య, సర్వర్ ఇబ్బందుల కారణంగా వివరాల నమోదులో తీవ్ర ఆలస్యం అవుతుంది. టీచర్లు విధిగా రెండు యాప్‌లలో నమోదు చేయాలి. పోషణ ట్రాకర్‌లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు వివరాలు, ఎన్‌హెచ్‌టీఎస్‌లో యాప్‌లో ప్రభుత్వం అందించే పోషణ వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే తరచూ ముఖ హాజరు నమోదుకు సర్వర్ సమస్యతో పని చేయడం లేదు. వివరాలు నమోదు చేసి ఫొటో తీసే సమయంలో నిలిచిపోవడంతో తిరిగి మొదటి నుంచి వస్తుంది.

కొత్త 5జీ ట్యాబ్ అందజేయాలి



పాత మొబైల్స్‌తో అంగన్‌వాడీ టీచర్లు అష్టకష్టాలు పడుతున్నారు. ఓ వైపు యాప్‌తో, మరో వైపు ఉన్నతాధికారుల ఒత్తిడి కారణంగా మనోవేదనకు గురవుతున్నారు. ఉద్యోగ విరమణ పొందిన స్థానాల్లో ఇన్‌చార్జీలుగా వ్యవహరిస్తున్న వారి పరిస్థితి మరింత దారుణంగా మారింది. ప్రభుత్వం వెంటనే కొత్త ట్యాబ్‌లు అందజేయడంతో పాటు రీచార్జి కూడా చేయాలి.

- కవిత, జిల్లా అధ్యక్షురాలు, అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్

జిల్లాలో వివరాలు ఇలా..

వనపర్తి జిల్లాలో 15 మండలాల పరిధిలో 268 పంచాయతీలు ఉండగా మూడు సెక్టార్లలో 589 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. 542 మంది టీచర్లు, 386 మంది ఆయాలు విధులు నిర్వహిస్తున్నారు. ఏడు నెలల నుంచి మూడేళ్ల లోపు 12,790, మూడేళ్ల నుంచి నుంచి ఆరేళ్లలోపు 6,484 మంది చిన్నారులు. గర్భిణులు 2,404, బాలింతలు 1,145 మంది కేంద్రాలకు వస్తున్నారు.

సొంత ఫోన్‌లతో నమోదు

ప్రభుత్వం అందించిన 4జీ మొబైల్ టీచర్లకు తలనొప్పిగా మారింది. ఇబ్బంది వస్తుండడంతో పక్కన పెట్టి కొందరు తమ సొంత ఫోన్లను వినియోగిస్తున్నారు. ప్రభుత్వం అందించిన ఫోన్లలో వివరాలు పొందుపరచడంలో గంటల సమయం వృథా అవుతున్నా.. పని పూర్తి కాని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులను పరిచయం చేసుకొని స్పోర్ట్స్ మీట్ ప్రారంభిస్తున్న అధికారులు



గిరిజన నృత్యాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థిని

» పీఎంశ్రీ ఉన్నత పాఠశాలో స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

మద్దూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా సెక్టోరియల్, మొబలైజింగ్ అధికారులు రాజేంద్ర కుమార్, విద్యాసాగర్, శ్రీనివాస్, యాదయ్య శెట్టి అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని పెదిరిపాడ్ పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని కల్పించడంతో పాటు ఆరోగ్యపరంగా ఎంతగానో దోహదపడుతాయన్నారు. పెదిరిపాడ్ పాఠశాల పీఎంశ్రీకి ఎంపిక కావడంతో ఎన్నో సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. గ్రామీణుల్లో ఉన్న క్రీడా నైపుణ్యం వెలికి తీయడానికి ఇదో మంచి అవకాశమన్నారు. గతంలో కూడా పాఠశాల వివిధ క్రీడల్లో మంచి స్థానం సంపాదించిందని, ఈ సారి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. స్పోర్ట్స్ మీట్ ప్రారంభం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల హెచ్‌ఎం బాలకిష్టప్ప, భాస్కర్, రవీందర్‌నాయక్, రాజరత్నం, శబరి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మహిళామణులే కీలకం

(5వ పేజీ తరువాయి)

పంచాయతీ ఎన్నికల్లో నారాయణపేట మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. జిల్లాలోని 13 మండలాల్లో మొత్తం ఓటర్ల సంఖ్య 3,96,541 ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,94,124 పురుషులు, 2,02,410 మహిళా ఓటర్లు ఉన్నారు. నారాయణపేట మండలంలో 24,792మంది మహిళా ఓటర్లు ఉండగా దామరగిద్ద మహిళా ఓటర్ల సంఖ్యలో రెండో స్థానంలో ఉంది. ఇక్కడ 23,067మంది మహిళా ఓటర్లు సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల భవితవ్యాన్ని నిర్ణయించనున్నారు. గద్వాల జిల్లాలోని 13 మండలాల్లో మొత్తం గ్రామీణ ఓటర్ల సంఖ్య 3,93,418 కాగా 1,93,627మంది పురుషులు ఉన్నారు. మహిళా ఓటర్ల సంఖ్య 1,99,781 దాకా ఉంది. గట్టు మండలంలో 24, 266మంది మహిళా ఓటర్లు ఉండగా తర్వాతి స్థానంలో మల్దకల్ మండలం ఉంది. ఇక్కడ 22,212మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వనపర్తి జిల్లాలోని 15 మండలాల్లో కూడా అదే పరిస్థితి. జిల్లాలో మొత్తం 3,82,295 మంది ఓటర్లు ఉండగా 1,90,068మంది పురుషులు, 1,92,223 మంది మహిళలు ఓటు హక్కును కలిగి ఉన్నారు. పాన్‌గల్ మండలంలో అత్యధికంగా 20,733మంది మహిళలకు ఓటు హక్కు ఉంది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని 20 మండలాల్లో అత్యధికంగా 6,47,342 మంది గ్రామీణ ఓటర్లు ఉండగా పురుషులు, మహిళా ఓటర్ల మధ్య వ్యత్యాసం స్వల్పంగా ఉంది. పురుష ఓటర్లు 3,23,016మంది ఉండగా మహిళలు 3,24,315మంది ఉన్నారు.

మహిళా ఓటర్లకు అధికార పార్టీ గాలం

స్థానిక సంస్థల ఎన్నికలను ఉమ్మడి జిల్లాలో మహిళా ఓటర్లు ప్రభావితం చేయబోతున్న క్రమంలో అధికార పార్టీ నాయకులు మహిళా ఓటర్లపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఆ పార్టీ అమలు చేస్తున్న పథకాలపైనే ఎమ్మెల్యేలు దృష్టి కేంద్రీకరించి అన్నిచోట్ల అదే ప్రచార చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను అధిక స్థానాల్లో గెలిపించుకుంటే రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మునిసిపల్ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేయవచ్చుననే ధృక్పథంతో కాంగ్రెస్ నాయకులు అడుగులు వేస్తున్నారు.

మద్యం మత్తులో యువకుల వీరంగం

» కత్తితో ఒకరిపై ఒకరు దాడి

» ఒకరి పరిస్థితి విషమం

» ఇరువర్గాలపై కేసు నమోదు: సీఐ

గద్వాల క్రైం, డిసెంబరు9(ఆంధ్రజ్యోతి):జోగుళాం బ గద్వాల జిల్లా కేంద్రంలో కొంతకాలంగా అల్లరిమూకల దాడులు జరుగుతూనే ఉన్నాయి. అయితే పోలీసుల నిర్లక్ష్యంతో ఈ దాడులు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. తాజాగా జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తాలో సోమవారం అర్ధరాత్రి వరకు పూటు గా మద్యం సేవిస్తూ కొందరు యువకులు ఒకరిపై ఒకరు కత్తితో దాడులు చేసుకున్న సంఘటన కలకలం రేపింది. ఇందుకు సంబంధించి పోలీసులు, స్థానికుల కథనం ఇలా ఉన్నది. కృష్ణవేణి చౌరస్తాలో ఉన్న వంశీ ఫొటోస్టూడియోలో వసంత్‌కుమార్, వంశీ, అరవింద్, బుల్లేట్ వంశీతో పాటు మరికొంద రు అర్ధరాత్రి వరకు మద్యం తాగుతూ ఉన్నారు. ఆ మద్యం మత్తులోనే ఏదో గొడవలను దృష్టిలో ఉం చుకొని వసంత్ కుమార్ అనే యువకుడు తన దగ్గర ఉన్న కత్తితో వంశీ, అరవింద్‌లపై దాడికి దిగాడు. ఈ క్రమంలో అరవింద్‌కు మెడమీద, భుజాల మీద, పక్కటెముకల దగ్గర మూడు కత్తిపోట్లు పడ్డాయి. వంశీ మణికట్టు, భుజాల మీద కత్తిపోట్లు పడ్డాయి. కాగా తమను వసంత్ కుమార్ ఎలాగైనా చంపుతాడనే ఉద్దేశంతో వసంత్‌కుమార్ చేతిలో ఉన్న కత్తిని లాక్కొని వంశీ, అరవింద్‌లు కూడా తిరిగి అతనిపైనే దాడిచేసి గాయపర్చారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న లాడ్జిలో పనిచేసే నేపాల్‌కు చెందిన రోషన్ అనే వారిని విడిపించేందుకు ప్రయత్నించగా అతడిపై కూడా కత్తితో దాడి చేశారు. అయితే అర్ధరాత్రి పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు ఈ గొడవను గమనించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వసంత్‌కుమార్ పరిస్థితి విషమించడంతో కర్నూల్ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ టంగుటూరి శ్రీను తెలిపారు. ఈ ఘటన మద్యం మత్తులోనే జరిగిందా, పథకం ప్రకారం చేశారా అనేది అనుమానంగా ఉన్నది. ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

గన్‌మెన్లు లేకుండానే.. ఎమ్మెల్యే పర్యటన

» తెల్లవారుజామున పట్టణంలో ప్రత్యక్షం

» పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్డు ఊడ్చిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

» పాత బజారులో అభివృద్ధి పనులకు రూ.5 కోట్లు

జడ్చర్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జడ్చర్ల మునిసిపాలిటీలో మంగళవారం తెల్లవారుజామున ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ఆకస్మికంగా పర్యటించారు. గన్‌మెన్‌లు, పార్టీ నాయకులు, పోలీసులు లేకుండా తిరిగారు. సిగ్నల్‌గడ్డ నుంచి గాంధీ చౌరస్తా వెళ్లే దారిలో ప్రధాన రహదారిపై రోడ్లు శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. ఊడ్చడానికి చీపుర్లు ఇవ్వడం లేదని చెప్పారు. కొబ్బరి ఆకుల చీపుర్లు గతంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కొనిచ్చాడని, అవి ఊడ్చడానికి అనువుగా లేకపోవడంతో సొంత డబ్బులతో కొనుక్కుంటున్నామని చెప్పారు. ఎమ్మెల్యే కార్మికులతో పాటు చీపురుతో రోడ్డు ఊడ్చారు. కార్మికులు కోరిన చీపుర్లు కొనివ్వాలని అక్కడికి వచ్చిన శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం పాతబజారులో ఖాళీ స్థలాల్లో ఉన్న చెత్తను తొలగించుకోవాలని యజమానులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. లేదంటే మునిసిపాలిటీ ఆధ్వర్యంలో శుభ్రం చేయించి, యజమానులకు జరిమానా విధించాలన్నారు. అనంతరం గాంధీచౌరస్తా నుంచి నేతాజీ చౌరస్తా వద్దకు చేరుకున్నారు. ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు మునిసిపాలిటీలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. పాతబజారు అభివృద్ధికి రూ.5 కోట్లు వెచ్చించనున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే ఒక్కడే వెళ్తుండడాన్ని గమనించిన కొందరు, ఆ పార్టీ నాయకులకు సమాచారం ఇచ్చారు. గాంధీ చౌరస్తా వద్దకు ఎమ్మెల్యే చేరుకున్న అనంతరం పార్టీ నాయకులు, స్థానికులు ఒక్కొక్కరుగా చేరుకున్నారు. కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ రాజేందర్‌గౌడ్, కౌన్సిలర్ రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేటినర్సింహులు, శ్యామ్, బాదిమి ధృవ, అనిల్‌రెడ్డి, వంశీ చారి తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ రాష్ట్ర కమిటీలోకి ఎన్.కురుమూర్తి



పాలమూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మంగళవారం ఎంపికయ్యారు. సీఐటీయూ రాష్ట్ర ఐదో మహాసభలు మెదక్ పట్టణంలో 7, 8, 9వ తేదీల్లో జరిగాయి. ఇందులో రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఎంపిక కాగా, రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్, వీరాంజనేయులు, కురుమూర్తి అభినందిం చారు. జిల్లాలో బలోపేతమైన కార్మిక వర్గం నిర్మాణంలో నల్లవెల్లి కురుమూర్తి కీలక భూమిక పోషించారని తెలిపారు.

రాష్ట్రస్థాయి ఆర్చరీలో పీయూ విద్యార్థి ప్రతిభ



రమావత్ రవికుమార్‌ను సన్మానిస్తున్న పీయూ వీసీ జీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్, అధికారులు

పాలమూరు యూనివర్సిటీ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్ సీఎస్‌ఎమ్ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతున్న రమావత్ రవికుమార్ రాష్ట్రస్థాయి జూనియర్స్, సీనియర్స్ ఆర్చరీ పోటీల్లో ప్రతిభ చాటాడు. సీనియర్స్ లెవెల్స్‌లో బంగారు పతకాన్ని, జూనియర్స్ లెవెల్స్‌లో కాంస్య పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా మంగళవారం పరిపాలన భవనంలోని వీసీ చాంబర్‌లో వీసీ జీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ పూస రమేష్‌బాబు శాలువాతో సన్మానించారు. విద్యార్థికి మంచి భవిష్యత్ ఉందని, బంగారు పతకాలతో పాటు జాతీయ స్థాయిలో ఎంపిక కావడం సంతోషకరమని అన్నారు. క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థులకు అన్ని రకాల సహకారం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ చంద్రకిరణ్, పీజీ ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి, ఇంజనీరింగ్ విభాగాధిపతి రామరాజు, పీడీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్రస్వామి ప్రతిష్ఠాపనోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భజన మండలి సభ్యులు

నారాయణపేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర స్వామి ఆలయంలో 110వ ప్రతిష్ఠాపనోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ప్రత్యేక పూజలతోపాటు మధ్యాహ్నం మహా రథోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. విద్వాన్ అనిల్‌దేశాయి రాఘవేంద్రస్వామి మహిమలను వివరించారు. జ్యోషి రఘుప్రేమాచార్య పంచాంగం బోర్డును ఆవిష్కరించారు. అర్చకులు నర్సింహాచారి, రాఘవేంద్రసేవా సమితి సభ్యులు లక్ష్మీకాంత్‌రావు, శ్రీనివాస్‌రావు, నర్సింహ, సీతారామారావు, శేషు, నారాయణరావు, నరహరి, రవితేజ, లక్ష్మీశోభన భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం



మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కన్వీనర్ హాజమ్మ

మక్తల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సమాచార హక్కు చట్టం రక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు నారాయణ, రాష్ట్ర మహిళా కన్వీనర్ హాజమ్మ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పీహెచ్‌ఎస్‌లో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు అవినీతి నిర్మూలనకై విద్యార్థుల పాత్ర, దళా రులతో సమాజానికి లాభమా? నష్టమా? అంశాలపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పుష్పలత, డీటీ శ్రీదేవి, హెచ్‌ఎం సుధీర్, కిష్టయ్యగౌడ్ పాల్గొన్నారు.

అంకిత భావంతో పని చేయాలి

» కొల్లాపూర్ ఆర్టీసీ డీఎం ఉమా శంకర్

కొల్లాపూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ డిపోలో కండక్టర్‌గా, ఏడీసీగా విధులు నిర్వహించి ఇటీవల జరిగిన పదోన్నతులలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్(టీఐ-3)గా పదోన్నతి పొందిన ఖాజా మైనోద్దిన్ తనిఖీ విభాగానికి, డిపోలో ఎల్‌హెచ్‌గా విధులు నిర్వహించిన చారి నాగర్‌కర్నూల్ డిపోకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళశారం డిపోలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డిపో మేనేజర్ ఉమా శంకర్ వారిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఎల్‌హెచ్‌గా పదోన్నతి పొంది డిపోకు కొత్తగా హైదరాబాద్, వనపర్తి డిపోల నుంచి వచ్చిన ఉద్యోగులకు సత్కరించి స్వాగతం పలికారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ.. తమ విధుల్లో అంకితభావంతో పని చేసి డిపోకు, సంస్థకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సూపరింటెండెంట్ రత్నమ్మ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ (ఇంధనం) భాస్కర్, ఏడీసీలు గౌసోద్దిన్, కేఎం నాయుడు, మెకానికల్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హార్వెస్టర్‌ను ఢీకొన్న కారు, ఒకరికి తీవ్ర గాయాలు

వంగూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని హైదరాబాద్ - శ్రీశైలం ప్రధాన రహదారిలోని వెల్మలపల్లి గేటు సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. వంగూరు మండలంలోని కోనేటిపూర్ గ్రామానికి చెందిన రింగ్ శ్రీను కారులో కల్వకుర్తి వైపు వెళ్తుండగా, పొలంలో నుంచి రోడ్డు మీదికి హార్వెస్టర్‌ను అకస్మాత్తుగా వచ్చింది. దీంతో కారు హార్వెస్టర్‌ను ఢీకొనడంతో రింగ్ శ్రీను తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లారు.

'ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

బాలానగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ లెనిన్ అన్నారు. మంగళవారం బాలానగర్, గుండేడ్, ఉడిత్యాల గ్రామాలలో సాయంత్రం జిల్లా పోలీస్ సురక్ష కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయకూడదని తెలిపారు. ఎన్నికల సమయంలో గొడవలు పెట్టుకుని కేసులు నమోదైతే ఎన్నికల కమిషన్ పరిధిలో ఉంటుందన్నారు. దీంతో ప్రతీ ఎన్నికల సమయంలో బైండోవర్ కేసులు నమోదవుతాయన్నారు. ఎన్నికల్లో డబ్బులు, మద్యంతో పట్టుబడితే మరో అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారని తెలిపారు. ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి గొడవలు పెట్టుకోకుండా సోదరాభావంతో ప్రచారాన్ని నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు ఎలా వేయాలి సారూ?

» పోలింగ్ కేంద్రాల్లో కనిపించని ప్రత్యేక ఏర్పాట్లు » దివ్యాంగులు, వయో వృద్ధులకు తప్పని కష్టాలు
» రేపు పంచాయతీ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. ఈ నెల 11న తొలి విడత పోలింగ్ జరుగనున్నది. అభ్యర్థులు ప్రచార హోరులో మునిగితేలుతున్నారు. పోలింగ్ నిర్వహణకు అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. కానీ పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లు మాత్రం చేయలేదు. ఈ విషయంపై అధికారులు దృష్టి సారించలేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. తీవ్ర అనారోగ్యం, కేంద్రాల వరకు రాలేని వారు ఓటు హక్కుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.


జగత్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం

అసెంబ్లీ , పార్లమెంటు ఎన్నికల్లో..

రాష్ట్ర వ్యాప్తంగా రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సమయంలో వృద్ధులు, దివ్యాంగులు ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాటు చేసింది. 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, 40 శాతానికి పైగా వికలత్వం ఉన్న దివ్యాంగులు ఓటు వేసేందుకు ప్రత్యేక సదుపాయాలు కల్పించింది. ఫారమ్ - 12 డీ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకే పోలింగ్ బృందం వచ్చి ఓటు వేయించింది. పోలింగ్ కేంద్రాలను గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఏర్పాటు చేయడంతో పాటు, ర్యాంపులు నిర్మించింది. వీల్ చైర్లు అందుబాటులో ఉంచడమే కాకుండా సహాయకులను అనుమతించింది. ఉచిత రవాణా వంటి సదుపాయాలను కల్పించింది.

ఈ సారి సదుపాయాలు నిల్

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులు, వయో వృద్ధులు ఓటు వేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు సదుపాయాలు కల్పించలేదు. వారి కోసం పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్లను మాత్రం అందుబాటులో ఉంచుతోంది. పోలింగ్ కేంద్రం వరకు వచ్చే బాధ్యతను మాత్రం ఓటర్లపైనే ఉంచింది. దీంతో వారికి అవస్థలు తప్పేట్లు కనిపించడం లేదు.

అందుబాటులో వీల్ చైర్లు

తరుణ్ చక్రవర్తి, జిల్లా పంచాయతీ ఆఫీసర్ : ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద దివ్యాంగులు, వయో వృద్ధుల సౌకర్యార్థం వీల్ చైర్లను అందుబాటులో ఉంచాం. వాటి సహాయంతో వారు కేంద్రంలోకి వెళ్లి ఓటు వేయొచ్చు. 'ఓట్ ఎట్ హోమ్' వంటి సౌకర్యాలు కల్పించడంపై ఎన్నికల సంఘం ఉన్నతాధికారుల నుంచి ఇప్పటివరకు ఆదేశాలు అందలేదు.

నేనే వెళ్లి ఓటు వేశా



బాలమ్మ, పెద్దగూడెం : రెండేళ్ల క్రితం జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలప్పుడు నేనే పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేశాను. ఇప్పుడు నడవలేని పరిస్థితిలో ఉన్నాను. పోలింగ్ కేంద్రం వరకు నడిచి వెళ్లడం కష్టమే. మాలాంటి వారు ఓటు వేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.

విద్యాశాఖ నిబంధనలు బేఖాతరు

» ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న కొందరు ఉపాధ్యాయులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు జోరుగా పాల్గొంటున్నారు. పోటీలో ఉన్న సతీమణులు, సోదరులు, బంధువులకు మద్దతుగా గ్రామాల్లో పర్యటిస్తున్నారు. కొందరు ఎన్నికల విధులు ఉన్నా, అనారోగ్యం కారణం చూపుతూ తప్పించుకుంటున్నారు. మరికొందరు ఉపాధ్యాయులు పాఠశాలకు సెలవు పెట్టి మరీ ప్రచారం చేస్తుండగా, ఇంకొందరు ఓటర్లకు ఫోన్లు చేస్తూ, మెసేజ్‌లు పంపిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. విద్యాశాఖ నిబంధనలను బేఖాతరు చేస్తూ వారు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మొదటి విడత ఎన్నికలు జరిగే మహమ్మదాబాద్, గండీడ్ , నవాబ్‌పేట, మహబూబ్‌నగర్ రూరల్, రాజాపూర్ మండలాల్లో ప్రచారానికి మంగళవారం చివరి రోజు కావడంతో కొందరు ఉపాధ్యాయులు జోరుగా పాల్గొన్నారు.

● మహబూబ్‌నగర్ జిల్లాలోని గండీడ్ మండల పరిధిలోని ఓ గ్రామంలో తమ బంధువులకు ఓటు వేయాలని ఓ ఉపాధ్యాయుడు ఓటర్లకు ఫోన్లు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

● మహమ్మదాబాద్ మండల పరిధిలోని ఓ తండాకు చెందిన ఉపాధ్యాయుడు మద్దతుదారుడి గెలుపుకోసం పాఠశాలకు సెలవు పెట్టి ప్రచారంలో పాల్గొంటున్నాడు.

● మరో తండాలోని ఏకోపాధ్యాయ పాఠశాలలో పని చేస్తున్న ఓ ఉపాధ్యాయుడు వడ్డీ వ్యాపారం చేస్తుంటాడు. అతడికి అధికార పార్టీ నాయకులతో సన్నిహిత సంబంధాలున్నాయి. తమ వారికే ఓటు వేయాలని తన వద్ద అప్పు తీసుకున్న వారిపై ఒత్తిడి తెస్తున్నాడు.

● బాలనగర్ మండలానికి చెందిన ఓ ఉపాధ్యాయుడు రంగారెడ్డి జిల్లాలోని ఓ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రస్తుతం ఓ అభ్యర్థి గెలుపుకోసం నిరంతరం కృషి చేస్తున్నాడు. ఇలా జిల్లాలో పలువురు, ఉపాధి హామీ ఉద్యోగులు పంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు.

చర్యలు తప్పవు

ప్రవీణ్‌కుమార్, డీఈవో, మహబూబ్‌నగర్ : ఉపాధ్యాయులు పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేస్తే చర్యలు తప్పవు. ఉపాధ్యాయులు ప్రచారంలో పాల్గొనకూడదు. విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించొద్దు. ఎవరైనా ప్రచారంలో పాల్గొంటున్నట్లు ఫిర్యాదు వస్తే సస్పెండ్ చేస్తాం.

గ్రామాలు ఖాళీ చేయిస్తే!

» ఉదండాపూర్ రిజర్వాయర్‌లో రెండు ముంపు గ్రామాలు
» పునరావాస కేంద్రానికి తరలిస్తే ఎక్కడి నుంచి పాలన?


ఉదండాపూర్ గ్రామం ఏరియల్ వ్యూ

జడ్చర్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలను ఖాళీ చేయిస్తే ఆ రెండు గ్రామపంచాయతీల పాలన ఎక్కడి నుంచి సాగుతుందన్న అంశం ప్రస్తుతం తెరపైకి వచ్చింది. ఆ గ్రామాల ప్రజలందరూ పునరావాస కేంద్రానికి చేరుకుంటే పరిస్థితి ఏమిటన్న చర్చ కొనసాగుతోంది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉదండాపూర్ రిజర్వాయర్‌ను నిర్మిస్తున్నారు. అందులో ఉదండాపూర్ గ్రామంతో పాటు పంచాయతీ పరిధిలోని ఒంటిగుడిసెతండా, వల్లూరు గ్రామంతో చిన్నగుట్టతండా, తుమ్మలకుంటతండా, రేగడిపట్టి తండాలు, నవాబ్‌పేట మండలంలోని శ్యామగడ్డతండాలు ముంపునకు గురవుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఉదండాపూర్, వల్లూరు గ్రామ పంచాయతీల్లో ఈ నెల 17న ఎన్నికలు జరుగనున్నాయి. ముంపునకు గురవుతున్న గ్రామాలన్నింటికీ కలిపి ఒకే స్థలంలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల అనంతరం రెండు గ్రామాలను ఖాళీ చేయించి, ప్రజలను పునరావాస కేంద్రానికి తరలిస్తే పాలకవర్గాల పరిస్థితి ఏమిటన్న ప్రశ్న తలెత్తుతోంది. ఒకే ప్రాంతం నుంచి రెండు గ్రామ పంచాయతీల పాలన ఎలా కొనసాగుతుందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామాలు ఖాళీ చేసినా రికార్డులలో మాత్రం ఉదండాపూర్, వల్లూరు రెవెన్యూ గ్రామాలుగానే కొనసాగుతాయని అధికారులు చెప్తున్నారు. ఈ అంశంపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

ఇవీ మేం ఎదుర్కొంటున్న సమస్యలు

» పరిష్కరించే వారికే ఓటు » కర్ని గ్రామంలో వాల్ పోస్టర్

మక్తల్‌రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : 'మాకు మందు, డబ్బులు అవసరం లేదు. మా సమస్యలను పరిష్కరించే వారికే ఓటు వేస్తాం' అని నారాయణపేట జిల్లా, మక్తల్ మండలంలోని కర్ని గ్రామ ఎస్సీ వాడ ప్రజలు స్పష్టం చేశారు. ఈ మేరకు వారు ఓ ఫ్లెక్సీని రూపొందించి ఏర్పాటు చేశారు. తమ వాడకు వచ్చే అభ్యర్థులు మందు, డబ్బు పంచొద్దని, సమస్యలను పరిష్కరించి, అభివృద్ధి చేయాలని ఆ పోస్టర్లో పేర్కొన్నారు. పరిష్కరించాల్సిన సమస్యలను, చేపట్టాల్సిన ప నులను అందులో పొందుపరిచారు. రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి, లైబ్రరీ, కమ్యూనిటీ హాల్ నిర్మించాలి, అంబేడ్కర్, పూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలి, లో ఓల్టేజీ విద్యుత్ సమస్యను పరిష్కరించాలి, తదితర డిమాండ్లు చేశారు.



కర్ని ఎస్సీ వాడలో వెలిసిన వాల్‌పోస్టర్



తెలుసుకుందాం!

చాలెంజ్ ఓటు అంటే ఏమిటి?

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఓటరు గుర్తింపుపై పోలింగ్ ఏజెంట్‌కు అనుమానం కలిగితే ఎన్నికల నిబంధనల మేరకు చాలెంజ్ చేయొచ్చు. సంబంధిత వ్యక్తి అసలు ఓటరే కాదని చాలెంజ్ చేస్తూ ప్రిసైడింగ్ అధికారికి రూ.5 రుసుము చెల్లించాలి. ఆయన వెంటనే విచారణ చేపడతారు. ముందుగా చాలెంజ్ చేసిన ఏజెంట్ నుంచి సాక్ష్యాలు సేకరిస్తారు. ఆధారాలు లేకపోతే చాలెంజ్‌ను తిరస్కరిస్తారు. ఆధారాలు ఉంటే తాను నిజమైన ఓటరునే అని నిరూపించుకునే అవకాశం ఆ వ్యక్తికి ఇస్తారు. అవసరమైతే గ్రామ అధికారి, క్యూలో ఉన్న ఇతర ఓటర్లను కూడా ప్రశ్నిస్తారు. చాలెంజ్ తప్పని తేలితే ఆ వ్యక్తికి ఓటు హక్కు ఇవ్వడంతో పాటు రూ.5 తిరిగి ఇస్తారు. వాస్తవమని తేలితే సదరు వ్యక్తిని ఓటు వేయనివ్వరు. అనుబంధం-13 ప్రకారం ఫిర్యాదు రాసి, పోలీసులకు అప్పగిస్తారు. చాలెంజ్ రుసుము ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తారు. అన్ని వివరాలను ఫారం-21 (అనుబంధం-14)లో నమోదు చేస్తారు. చాలెంజ్ ఫీజు రసీదు అనుబంధం-15 ప్రకారం జారీ అవుతుంది.

ఎంత నగదు తీసుకెళ్లొచ్చు?



మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెం బరు 9 (ఆంధ్రజ్యోతి) : ఏ ఎన్నికల సమయంలోనైనా భారీగా నగదు పట్టుబడుతుండటం మనకు తెలిసిందే. అసలు ఎంత నగదును వెంట తీసుకెళ్లొచ్చన్న సందేహం చాలా మందికి ఉంటుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఒక వ్యక్తి రూ.50 వేలు మాత్రమే తన వెంట తీసుకెళ్లేందుకు అనుమతి ఉంటుంది. అంత కన్నా ఎక్కువ ఉంటే, ఆ మొత్తానికి సంబంధించిన సరైన పత్రాలను వెంట ఉంచుకోవాలి. లేకపోతే పోలీసులు సీజ్ చేస్తారు. తక్కువ మొత్తంలో లభించిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ఎక్కువగా ఉంటే ఎన్నికల అధికారులు ఆదాయ పన్ను, జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు.

ఉల్లంఘిస్తే అవస్థలే!

» ఎన్నికల నియమావళిపై అప్రమత్తంగా ఉండాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలి. లేదంటే ఎన్నికలకు దూరమయ్యే పరిస్థితి రావొచ్చు. ఎందుకంటే ఎన్నికల ప్రవర్తన నియమావళిని (కోడ్) ఉల్లంఘించిన వారు పోటీ చేయకుండా నిషేధించే అవకాశం ఉంటుంది. అవసరమైతే ఎన్నికల సంఘం క్రిమినల్ కేసు నమోదు చేయొచ్చు. నేరం రుజువైతే జైలు శిక్ష కూడా పడొచ్చు. అందుకే ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు నిబంధనల మేరకు నడుచుకోవాల్సిందే. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తుంది. ఏదైనా రాజకీయ పార్టీ లేదా అభ్యర్థి ఈ నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటుంది.

క్రైం కార్నర్

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య


సురేంద్రాచారి (ఫైల్)

మిడ్జిల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండలంలోని వాడియాలలో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సురేంద్రాచారి (45) కుటుంబ సభ్యులందరూ సోమవారం రాత్రి హాల్‌లో నిద్రపోయారు. అతడు ఒక్కడే బెడ్‌రూమ్‌లో పడుకున్నాడు. మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులు లేచి చూసే సరికి ఆయన ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటనపై గ్రామంలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై తమకు ఫిర్యాదు అందలేదని మిడ్జిల్ ఎస్ఐ శివనాగేశ్వరనాయుడు తెలిపారు.

ఉపాధ్యాయుడి ఆత్మహత్యాయత్నం

గద్వాల క్రైం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని వేణుకాలనీలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు రమణారెడ్డి నివాసం ఉంటున్నాడు. మంగళవారం ఉదయం అతడు గడ్డిమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలించారు. అయితే ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. సంఘటనపై ఫిర్యాదు అందలేదని ఎస్ఐ కల్యాణ్‌కుమార్ తెలిపారు.

100 లీటర్ల మద్యం పట్టివేత

ఖిల్లాఘణపురం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా తరలిస్తున్న 100 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నట్లు ఖిల్లాఘణపురం ఎస్ఐ వెంకటేశ్ తెలిపారు. వనపర్తి జిల్లా, ఖిల్లాఘణపురం మండల కేంద్ర శివారులో మంగళవారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఒక ఆటోలో ఇద్దరు వ్యక్తులు వస్తుండగా ఆపి సోదా చేశారు. అందులో 556 మద్యం సీసాలు (100.08 లీటర్లు) లభించాయి. పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు పంచేందుకు తీసుకెళ్తున్నట్లు నిందితులు అంగీకరించారని ఎస్ఐ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు.

కాటన్ మిల్లులో స్వల్ప అగ్ని ప్రమాదం

కల్వకుర్తి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి సమీపంలోని బాలాజీ కాటన్ మిల్లులో మంగళవారం స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. మిల్లు వెనుక మోటార్ ఉన్న ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన మిల్లు సిబ్బంది మంటలను ఆర్పేందుకు యత్నించడంతో పాటు, అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందిం చారు. ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. ప్రమాదంలో కొద్దిపాటి లింట్ డస్ట్ మాత్రమే దగ్ధమైందని, ఎలాంటి నష్టమూ వాటిల్లలేదని తెలిపారు.

రెండు బైక్‌లు ఢీకొని వ్యక్తి మృతి

» ఇటిక్యాల గురుకుల పాఠశాల సమీపంలో ఘటన

ఇటిక్యాల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని, ఓ వ్యక్తి మృతి చెందాడు. జోగుళాంబ గద్వాల జిల్లా, ఇటిక్యాల మండల పరిధిలోని గురుకుల పాఠశాల సమీపంలో మంగళవారం సాయంత్రం ఈ ప్రమాదం జరిగింది. ఎస్ఐ రవి నాయక్ కథనం ప్రకారం.. ఇటిక్యాల గ్రామానికి చెందిన చాకలి కృష్ణ(40) ద్విచక్ర వాహనంపై గద్వాల నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. అదే సమయంలో మరో ద్విచక్రవాహనం ఇటిక్యాల నుంచి జాతీయ రహదారి వైపు వెళ్తోంది. రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తూ ఢీకొనడంతో కృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ద్విచక్రవాహనంపై ఉన్న వ్యక్తి వివరాలు తెలియరాలేదని ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

హత్య కేసులో ఐదుగురికి జీవిత ఖైదు

» రూ.5000 చొప్పున జరిమానా
» వివాహేతర సంబంధం నేపథ్యంలో ఘాతుకం
» వెల్లడించిన జోగుళాంబ గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల క్రైం/అలంపూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : వివాహేతర సంబంధం నేపథ్యంలో భర్తను హత్య చేయించిన ఘటనలో భార్య, ఆమె ప్రియుడితో పాటు, మరో ముగ్గురికి జీవిత ఖైదు విధిస్తూ న్యాయాధికారి తీర్పు వెల్లడించారు. కేసు వివరాలను జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మంగళవారం వెల్లడించారు. అలంపూర్ గ్రామానికి చెందిన చాకలి శాలు అలియాస్ ఆటో శాలు (36) 2019, జూన్ 4న భార్య కృష్ణవేణితో కలిసి తమ కుమార్తె కీర్తికి వైద్యం కోసం కర్నూలుకు ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. నలుగురు వ్యక్తులు వారిని అడ్డుకొని శాలు తలపై బీరు బాటిల్‌తో కొట్టి పక్కనున్న పొలాల్లోకి ఈడ్చుకెళ్లారు. ఈ విషయాన్ని కృష్ణవేణి తన మరిది కాకనూరి గోపికి ఫోన్ చేసి చెప్పింది. అతడు వచ్చి చూసే సరికి సోదరుడు శాలు చనిపోయి ఉన్నాడు. సంఘటనపై అదే రోజు అలంపూర్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి కేసు నమోదు చేయగా, సీఐ రాజు విచారణ చేపట్టారు. కృష్ణవేణికి సాంకేటి మహేశ్‌తో వివాహేతర సంబంధం ఉందని, అందుకు భర్త అడ్డు వస్తున్నాడని ప్రియుడితో పాటు మరో ముగ్గురితో కలిసి చంపించినట్లు గుర్తించారు. 2019, జూన్ 7న నిందితులను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. అనంతరం సీఐ వెంకటరామయ్య 2020, జూలై 30న కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేశారు.

మంగళవారం జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎన్. ప్రేమలత కేసు పూర్వపరాలను విచారించి, వాదాపవాదాలను విన్నారు. వారి కుమార్తె బలమైన సాక్ష్యంతో పాటు, పోలీసులు సేకరించిన ఆధారాలను పరిశీలించారు. నిందితులు ఏ1. చాకలి కృష్ణవేణి, ఏ2 సాంకేటి మహేశ్, ఏ3 దాదాపోగు మహేష్, ఏ4. ఈడిగ మహేంద్ర, ఏ5. హల్వా రాజాలపై నేరం రుజువైంది. వారికి జీవిత ఖైదుతో పాటు, రూ. 5 వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయాధికారి తీర్పు వెల్లడించారు. నేరస్థులకు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులు, పీపీలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఎన్నికలను బహిష్కరించినా స్పందన లేదు

» ఎర్రవల్లి, ఎర్రవల్లి తండా గ్రామస్థుల ఆవేదన » 8వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

చారకొండ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ ఎన్నికలను బహిష్కరించినా స్పందన లేకపోయిందని ఎర్రవల్లి, ఎర్రవల్లి తండాల గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గోకారం రిజర్వాయర్‌లో గ్రామాలు ముంపునకు గురవుతున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సమస్యను పరిష్కరించాలని వారు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ డిండి - నార్లాపూర్ ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న గోకారం రిజర్వాయర్‌తో స్థానిక రైతులకు ఎలాంటి ఉపయోగమూ లేదని ఆరోపించారు. తమ గ్రామాలు ముంపునకు గురి కాకుండా చూడాలని సర్పంచు ఎన్నికలను బహిష్కరించినా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వం జారీ చేసిన ఆర్ అండ్ ఆర్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రిలే దీక్షలో నిర్వాసితులు పెద్దయ్యగౌడ్, ఏకుల పర్వతాలు, సంజీవ, అల్వాల్, బలరామ్, పార్వతమ్మ, పద్మమ్మ, పర్వతాలు పాల్గొన్నారు.


రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నిర్వాసితులు

ఇతర వర్గాలకు అవకాశం కల్పించాలి

» ఎస్టీ ఓటర్లు లేని 5 గ్రామ పంచాయతీలు
» ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన గ్రామస్థులు

అమ్రాబాద్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఎస్టీ ఓటర్లు లేని గ్రామాల్లో ఇతర ఓటర్లకు అవకాశం కల్పించాలని ఐదు గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండల పరిధిలోని కల్మోనిపల్లి, కుమ్మరోనిపల్లి, వంగురోనిపల్లి, బీకే.లక్ష్మాపూర్, ప్రశాంత్‌నగర్ గ్రామాల్లో ఎస్టీ ఓటర్లు లేరు. కానీ ఆయా గ్రామాలను ఏజెన్సీ పేరుతో (1950 ఏజెన్సీ గెజిట్‌లో ఈ గ్రామాల పేర్లు లేవు) ఎస్టీలకు రిజర్వు చేశారు. దీంతో సర్పంచ్, వార్డు స్థానాలకు ఎవరూ నామినేషన్ వేయకపోవడం వల్ల ఎన్నికలు నిర్వహించే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు కలుముల నాసరయ్య, పి.నరసింహ, వెంకటేశ్వర్లు, వెంకటాచలం, ఆంజనేయ లు, మహేష్, ఎల్లయ్య తదితరులు మంగళవారం అమ్రాబాద్ మండల కేంద్రంలో సమావేశమయ్యారు. ఎన్నికల అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయా గ్రామాలను ఇతర సామాజిక వర్గాలకు కేటాయించి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తడకల మధ్య పోలింగ్ కేంద్రం


» చిన్నోనిపల్లి పునరావాస కేంద్రంలో పరిస్థితి
» నలుగురు అభ్యర్థులు, మొత్తం 849 ఓట్లు


పిల్లర్లకు తడకలు కట్టి ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం

గట్టు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లాలోని చిన్నోనిపల్లి పునరావాస కేంద్రంలో పంచాయతీ ఎన్నికల పోలింగ్ కష్టతరంగా మారింది. ఈ కేంద్రంలో తొలిసారి ఎన్నికలు జరుగుతున్నాయి. నలుగురు అభ్యర్థులు పోటీలో ఉండగా, 849 మంది ఓటర్లు ఉన్నారు. ఈ నెల 11న పోలింగ్ జరగాల్సి ఉండగా, కేంద్రాల ఏర్పాటు సమస్యగా మారింది. ఇక్కడ ప్రభుత్వ భవనాల నిర్మాణం పూర్తి కాలేదు. పాఠశాల భవనంలో పిల్లర్లు మాత్రమే ఉండటంతో అధికారులు వాటికే తడకలను కట్టి పోలింగ్ కేంద్రాలుగా మార్చారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన సదుపాయాలు లేకపోవడంతో గ్రామస్థుల ఇళ్లలోనే బస చేయాల్సి వస్తోంది.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

మక్తల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జీహెచ్‌ఎం వెంకటయ్యగౌడ్, పీడీ రూప అన్నారు. నారాయణపేట జిల్లా, మక్తల్ మండలంలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్‌జీఎఫ్ అండర్-14 ఖోఖో ఉమ్మడి జిల్లా బాల, బాలికల జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన 200 మంది బాలబాలికలు పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలం, పీఈటీలు సత్యనారాయణ, సాయినాథ్, రమేశ్, వెంకటేశ్, రాజు, మన్యం, మీనాకుమారి, పుష్ప, దీప, చంద్రకళ, గౌరీ, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

సదా మీ సేవలో..

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!
ఈ క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించండి
గద్వాల జిల్లా : 9985404383
మహబూబ్‌నగర్ జిల్లా: 8096677362
నాగర్‌కర్నూల్ జిల్లా : 8374394441
నారాయణపేట జిల్లా : 9985456557
వనపర్తి జిల్లా : 9010937550
పత్రిక పంపిణీలో ఏవైన అసౌకర్యాలు కలిగితే నిస్సంకోచంగా ఫోన్ చేసి తెలియజేయగలరు.
సర్క్యులేషన్ మేనేజర్: 9985411170

న్యూస్ బాక్స్

తొలిదశ ఎన్నికలకు సర్వం సిద్ధం



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి తెలిపారు. 11వ తేదీన జరిగే మొదటి దశ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ రాణి కుముదిని కలెక్టర్లతో వీసీలో దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నిర్వహించనున్న మొదటి విడత 5 మండలాల్లోని 87 గ్రామ పంచాయతీలు, 780 వార్డులకు గాను 5 సర్పంచ్, 104 వార్డు మెంబర్లు ఏకగ్రీవమైనట్లు తెలిపారు. మిగిలిన 82 సర్పంచు స్థానాలకు, 675 వార్డు మెంబర్ల స్థానాలకు ఎన్నికలను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

ఆత్మకూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 14న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆత్మకూరు ఎంపీడీవో శ్రీపాద మండల పంచాయతీ అధికారి శ్రీరామ్‌రెడ్డిలు తెలిపారు. ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బ్యాలెట్, ఓటరు జాబితా, బ్యాలెట్ బాక్సు, పోలింగ్ కేంద్రాల జాబితాను పరిశీలించారు.

కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఏకగ్రీవం

పాన్‌గల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని 28 గ్రామ పంచాయతీలకు ఈనెల 17న నిర్వహించే మూడో విడత ఎన్నికలకు మంగళవారంతో నామినేషన్లు ఉపసంహరణ కావడంతో ఒకే ఒక్క నామినేషన్లు ఉన్న గ్రామాలు మూడు ఏకగ్రీవం అయ్యాయి. మండలంలోని దావాజీపల్లి సర్పంచ్‌గా సుగురమ్మ, బహదూర్ గూడెం సర్పంచ్‌గా మేనిగా రమాదేవి, జమ్మాపూర్ సర్పంచ్‌గా కురువ మల్లయ్య కాంగ్రెస్ పార్టీ మద్ధతుతో ఏకగ్రీవం అయ్యాయి. దావాజీపల్లిలో 10 వార్డు సభ్యులు బుసిరెడ్డిపల్లిలో 10 వార్డు సభ్యులు బహదూర్ గూడెంలో 8 వార్డు సభ్యులు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా 25 గ్రామ పంచాయతీల్లో మూడో విడత ఎన్నికలు జరగనున్నాయి.

పెబ్బేరు మండలంలో మూడు

పెబ్బేరురూరల్ డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పెబ్బేరు మండలంలో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం అభ్యర్థుల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి కావడంతో మొత్తం 20 గ్రామ పంచాయతీలుండగా మూడు గ్రామ పంచాయతీ సర్పంచులు ఏకగ్రీవమయ్యారు. రామమ్మపేట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పద్మమ్మ ఒక్కరు మాత్రమే నామినేషన్ వేయడంతో ఆమె సర్పంచుగా ఏకగ్రీవమయ్యారు. పెంచికలపాడు గ్రామం నుంచి సర్పంచు అభ్యర్థిగా జయన్న నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాంపురం గ్రామం నుంచి నాగేశ్వరమ్మ శివరాజు కాంగ్రెస్ నాయకుల గ్రామస్థుల సహకారంతో ఏకగ్రీవంగా ఎన్నికైంది. పద్మమ్మ జయన్న నాయుడులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సభ్యులు కాగా నాగేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నుంచి నజరానాతో పాటు ఎమ్మెల్యే మేఘారెడ్డి గ్రామాభివృద్ధి కోసం రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఇది వరకే ప్రకటించారు.

చిన్నంబావి : మంగళవారం మండల పరిధిలోని గడ్డబస్వాపూర్ గామంలో నామినేషన్లు దాఖలు చేసింది. ఇద్దరు అభ్యర్థులకు బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో కాంగ్రెస్ బలపరి చిన అభ్యర్థి చంద్రకళను గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధి జరగాలని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శుభ్రత పాటించని హోటల్‌పై చర్యలు

- కాలకృత్యాలు తీర్చుకున్న చేతులతోనే హోటల్‌లోకి వెళ్లిన సిబ్బంది
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో
- తాత్కాలికంగా సీజ్ చేసిన అధికారులు



హోటల్ యజమానితో మాట్లాడుతున్న మునిసిపల్ అధికారులు

వనపర్తి టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఒక వ్యక్తి శుభ్రత పాటించకుండా, కాలకృత్యాలు చేసి చేతులు కడుక్కోకుండానే హోటళ్లోకి వెళ్లిన కారణంగా హోటల్‌పై అధికారులు చర్యలు తీసుకున్నారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలోని ఫ్రెండ్స్ కేఫ్ బిర్యానీ సెంటర్‌లో జరిగిన సంఘటన మంగళవారం పట్టణంలో వైరల్‌గా మారింది. హోటల్‌లో పని చేసే వ్యక్తి మంగళవారం తెల్లవారుజామున హోటల్ ముందే కాలకృత్యాలు నిర్వహించాడు. అనంతరం చేతులు శుభ్రంగా చేసుకోకుండానే హోటల్‌లోని వంట సామగ్రి, పాత్రలను పట్టుకుంటు లోపలికి వెళ్లాడు. ఆ సన్నివేశాలను కొందరు ఫోన్‌లో వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీంతో స్పందించిన మునిసిపల్ మేనేజర్ శంకర్, హెల్త్ అసిస్టెంట్ శివకుమార్ తమ బృందంతో కలిసి కమిషనర్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు హోటల్‌ను తాత్కాలికంగా సీజ్ చేశాడు. దీనిపై అధికారులను వివరణ కోరగా... హోటల్‌లో పని చేసే వ్యక్తి చేసని తప్పిదాన్ని వీడియోలో గుర్తించడం జరిగిందని, విషయాన్ని మునిసిపల్ కమిషనర్, ఫుడ్ సేఫ్టీ అధికారులకు వివరించడం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయంలో ఎలాంటి శుభ్రత పాటించకుండా, నీచంగా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. అధికారుల సూచనల మేరకు తాత్కాలికంగా హోటల్ సీజ్ చేశామని, తదుపరి చర్యలు అధికారుల ఆదేశాల ప్రకారం తీసుకుంటామని తెలిపారు.

శిక్షలు పడటానికి సాక్ష్యాధారాలు సమగ్రంగా సేకరించాలి



పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ సునీతారెడ్డి

కొత్తకోట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : నేరస్తులకు శిక్షలు పడడానికి పోలీసులు సాక్ష్యాధారాలు సమగ్రంగా సేకరించాలని ఎస్పీ సునీతారెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులతో మాట్లాడుతూ బాధితులకు మొదట గుర్తొచ్చేది పోలీసుస్టేషనే అన్నారు. వారి నమ్మకాన్ని ఒమ్ముకాకుండా పోలీసులు సేవలు అందించాలన్నారు. నమోదైన కేసులను త్వరగా ఛేదించేందుకు అన్ని విధాలుగా శోధించాలన్నారు. పోలీసు ప్రతిష్ఠను పెంచడానికి క్షేత్రస్థాయిలో విధులు మంచిగా నిర్వహిస్తేనే పోలీస్ ప్రతిష్ఠ పెరుగుతుందన్నారు. అంతకు ముందు రిసెప్షన్, లాకప్, రికార్డు గదులు, సీజ్ అయినా వాహనాలను పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆమె వెంట ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు, సీఐలు రాంబాబు, శ్రీనివాస్, అప్పలనాయుడు, ఎస్ఐ ఆనంద్ ఉన్నారు.

'తెలంగాణ విముక్తి ప్రదాత సోనియాగాంధీ'



వనపర్తిలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న నాయకులు

వనపర్తి టౌన్, పెబ్బేరు, కొత్తకోట, శ్రీరంగాపూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కలిగించిన మహనీయురాలు సోనియాగాంధీ అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

పెబ్బేరు మునిసిపాలిటీలో మంగళవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

కొత్తకోట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రశాంత్, చంద్రశేఖరరెడ్డి, డాక్టర్ బాబు, బోయోజ్, మేస్త్రీశీను, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో శ్రీరంగాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కుమ్మరి గోవింద్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.



పెబ్బేరులో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

- పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు



సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

ఆత్మకూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లో శాస్త్రీయ విద్యా దృక్పథాన్ని పెంపొందించాల్సిన పాలక ప్రభుత్వాలు మతోన్మాదాన్ని మూఢనమ్మకాలను పెంచి పోషించే విధానాలను విద్యారంగంలో తీసుకొస్తున్నాయని మండిపడ్డారు. జాతీయ నూతన విద్యా విధానం పేరుతో నిరుపేద విద్యార్థులకు విద్యను దూరం చేసే ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని ఎంజీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన పీడీఎస్‌యూ జిల్లా నాలుగో మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్రాల బడ్జెట్‌లో విద్యారంగానికి అతి తక్కువ నిధులు కేటాయిస్తూ.. ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకోవాలని చూస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకత్వంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా గత కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే విద్యారంగానికి అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, మోహన్, రాజు, అనిల్, దిలీప్, శివశంకర్, మహేష్ పాల్గొన్నారు.

ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి



యూనిఫామ్ పంపిణీ చేస్తున్న డాక్టర్ వంశీకృష్ణ

వీపనగండ్ల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల్ల సంఖ్య పెంచాలని డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని, ఎప్పుడు అందుబాటులో ఉండాలని తెలిపారు. గర్భిణులు, చిన్నపిల్లల టీకాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఐఎస్ డాక్టర్స్ కరుణశ్రీ, భాగ్యశ్రీ, సిబ్బంది కవిత, కేశవులు, కమలమ్మ, విజయకు మార్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని ఎన్నికల సిబ్బందిని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మొదటి విడత పోలింగ్ ప్రక్రియ డిసెంబరు 11వ తేదీన నిర్వహించనున్న నేపథ్యంలో ఈ రెండు రోజులు అత్యంత కీలకమన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై మంగళవారం కలెక్టర్ అన్ని మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటి విడత పోలింగ్ జరగనున్న పెద్దమందడి, ఘణపూర్, రేవల్లి, ఏదుల, గోపాల్‌పేట ఎంపీడీవోలు, తహసీల్దార్లు ఈ రెండు రోజులు మండల కేంద్రాల్లోనే ఉండాలని ఆదేశించారు. పోలింగ్ డే రోజున ఉదయం ఏడు గంటలకు తప్పనిసరిగా పోలింగ్ ప్రారంభం కావాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యానాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, వ్యయ పరిశీలకులు శ్రీనివాస్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అమలుకాని హామీలతో మోసం చేసిన కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అధికార దాహం కోసం మాయమాటలు చెప్పి, అమలు గానీ హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఓటర్లకు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం విజయ్ దివాస్ కార్యక్రమం నిర్వహించేందుకు కొత్తకోటకు వచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అంబేడ్కర్ విధానాలతో రాష్ట్రాన్ని సాధించి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ దేశంలోనే మొదటిస్థానంలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపాడన్నారు. భవిష్యత్ తరాల వారికి కేసీఆర్ చేసిన గొప్ప విషయాలు తెలియజేయడంలో భాగంగానే నవంబరు 29ని దీక్ష దివాస్, డిసెంబరు 9ని విజయ్ దివాస్‌గా నిర్వహించాలన్నారు. పాలమూరు బిడ్డను అని చెప్పుకునే సీఎం రేవంత్‌రెడ్డి పాలమూరు ప్రాజెక్టును ఎందుకు పడావు పెట్టాడో ప్రజలకు చెప్పాలన్నారు. చైతన్యంతో కాంగ్రెస్ మద్దతుదారులను ఓడిస్తేనే మిగిలిన మూడేళ్ల కాలంలో హామీలు అమలు చేయడానికి ప్రభుత్వం పని చేస్తుందని హితబోధ చేశారు. అంతకు ముందు అంబేడ్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సమావేశంలో విశ్వేశ్వర్, వామన్‌గౌడ్, మౌనిక, చెన్నకేశవరెడ్డి, వాసుదేవరెడ్డి, అయ్యన్న, జగన్మోహన్‌రెడ్డి, నాగన్న సాగర్, గోపాల్ నాయక్ ఉన్నారు.

కేసీఆర్ ఆమరణ దీక్షతోనే తెలంగాణ ప్రకటన



మాట్లాడుతున్న దిలీప్ కుమార్ రెడ్డి

పెబ్బేరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్షతోనే నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి, రాములు యాదవ్ అన్నారు. విజయ దివాస్ సందర్భంగా మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి మాట్లాడారు. కేసీఆర్ రణబేరీ, ఆత్మార్పణకు డిసెంబరు 9న సంకల్పించిన రోజున విజయ దివాస్ జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నో అవమానాలు, ఒడిదుడుకులు, నిర్బంధాలను ఎదుర్కొని కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో అగ్రబాగాన నిలిపారని కొనియాడారు. కర్రెస్వామి, విశ్వరూపం, సాయినాథ్, శ్రీనివాసులు, బాలస్వామి, రఘు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారం

ఖిల్లాఘణపురం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అన్ని గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు, సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల పంచాయతీ ఎన్నికల మొదటి విడత ప్రచారం మంగళవారం ముగిసింది. పంచాయతీ అభ్యర్థుల గుర్తులపై మోగిన ప్రచార రథాల మైకులు మూగబోయాయి. సర్పంచ్ అభ్యర్థులు ర్యాలీలు నిర్వహించి ఓటరును ప్రసన్నం చేసుకోవడానికి సర్వ ప్రయత్నాలు చేశారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వైన్ షాపులు మంగళవారం సాయంత్రం 5 గంటలకు మూతపడ్డాయి. మండల కేంద్రంలోని వైన్ షాపులను తనిఖీ చేసి ఎక్సైజ్ ఎస్ఐ సునీత దుకాణాలకు తాళాలు వేయించి సీజ్ చేశారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణ అనంతరం ప్రభుత్వ నిబంధనల మేరకు తదుపరి వైన్స్ దుకాణాలు తెరుచుకుంటాయని ఎక్సైజ్ ఎస్ఐ సునీత తెలిపారు.

ఖిల్లాఘణపురంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..

- సిరిసాల కృష్ణవేణి సాయినాథ్



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సిరిసాల కృష్ణవేణి సాయినాథ్

ఖిల్లాఘణపురం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి సిరిసాల కృష్ణవేణి సాయినాథ్ తెలిపారు. ఖిల్లాఘణపురం పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ సర్పంచ్ అభ్యర్థిగా సిరిసాల కృష్ణవేణి సాయినాథ్ మంగళవారం విస్తృతంగా ప్రచారం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అందిస్తున్న నిధుల వివరాలు తెలుపుతూ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అమెజాన్ సంస్థలో మంచి జీతంతో ఉన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి ప్రజలకు సేవ చేయడానికి సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచినట్లు తెలిపారు. బీజేపీ రాష్ట్ర నాయకుల మద్ధతుతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. డిగ్రీ కళాశాల, మినీ స్టేడియం, యువతలో స్కిల్ డెవలప్‌మెంట్ పెంచడానికి శిక్షణ కేంద్రంను ఏర్పాటు చేసి విద్యారంగం అభివృద్ధి చేసేలా కృషి చేస్తానన్నారు. గ్రామానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించి, ప్రతీ ఏడాదికి రెండుసార్లు ఉచిత వైద్య శిబిరాలు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. యువతకు ఉపాధి కల్పన, విద్యార్థుల ఉన్నత చదువుకు ఆర్థిక సాయం లాంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. మహిళలు, గృహిణులకు స్వయం ఉపాధి కొరకు ఉచితంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వస్తామన్నారు.

గుడిసె లేని గ్రామంగా మార్పు చేస్తా

- తీనేటి పద్మశ్రీ బాలీశ్వర్‌రెడ్డి



ఎన్నికల ప్రచారం చేస్తున్న తీనేటి పద్మశ్రీ బాలీశ్వర్‌రెడ్డి

ఖిల్లాఘణపురం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సోలీపూర్‌లోని ప్రతీ కుటుంబానికి ఇల్లు నిర్మాణం చేపట్టి గుడిసె లేని గ్రామంగా మార్పు చేస్తానని మాజీ సర్పంచ్ పద్మశ్రీ బాలీశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని సోలీపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా మరోసారి పోటీ చేస్తున్నానని ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జిల్లాలో ఎక్కడా లేని విధంగా సోలీపూర్ గ్రామంలో 236 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం, ప్రతి కాలనీకి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గత సర్పంచ్ 5 ఏళ్ల పదవీకాలంలో గ్రామ అభివృద్ధికి సుమారు రూ.30 కోట్ల నిధులు ఖర్చు చేసి ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ సౌకర్యం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి ఆర్థిక సాయం అందజేసి ప్రజా సంక్షేమం కోసం కృషి చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవ చేసినట్లు గుర్తు చేశారు. మరోసారి సోలీపూర్ గ్రామ ప్రజలు సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు , ఇల్లు లేని మిగిలిన వారికి ఇళ్ల నిర్మాణం, సీసీ రోడ్లు, రోడ్డు వెంట విద్యుత్ దీపాలు, రైతుల పంట పొలాలకు రహదారులు నిర్మిస్తామన్నారు. రైతుల ధాన్యం ఒకే చోట ఆరబోయడానికి సీసీతో కల్లాల నిర్మాణం చేపడుతామన్నారు. మెరుగైన వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ప్రజలు ఓటు హక్కు స్వేచ్ఛగా

వినియోగించుకోవాలి

వనపర్తి రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజలు ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సీఐ కృష్ణ ప్రజలకు సూచించారు. మంగళవారం వనపర్తి మండల పరిధిలోని కడుకుంట్ల, దత్తాయిపల్లి, చందాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ప్రజాస్వామ్య ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి, జిల్లాలో శాంతిభద్రతలను పటిష్ఠంగా నియంత్రించడానికి వనపర్తి ఎస్పీ సునీత రెడ్డి ఆదేశాల మేరకు భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంపు, చట్టాన్ని చేతులెత్తి చూపే వ్యక్తులకు కఠిన హెచ్చరిక, ప్రతిపౌరుడు నిర్భయంగా తన ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పించేందుకు పోలీస్ ప్రత్యేక బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని సీఐ తెలిపారు. సీఐ ప్రజలకు పిలుపునిస్తు యువత , మహిళలు, వృద్ధులు అందరూ ఓటు వేసి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేది ఆయుధాలు కాదు పౌరుల బాధ్యత ఓటు వేయండి గ్రామం బలపడుతుందన్నారు. ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో వనపర్తి రూరల్ ఎస్ఐ జలంధర్‌రెడ్డి, వేణుగోపాల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం బీజేపీకే సాధ్యం

ఖిల్లాఘణపురం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణలో ప్రజా సంక్షే మం బీజేపీకే సాధ్యమని బీజేవైఎం రాష్ట్ర అ ధ్యక్షుడు గణేష్ కుండే తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్ర ధాని మోదీ ఆధ్వర్యంలోనే దేశ అభివృద్ధి సా ధ్యమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధుల తోనే గ్రామ అభివృద్ధి జరుగుతుందన్నారు. సీ ఎం రేవంత్‌రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వే షన్ ఇస్తామని నమ్మక ద్రోహం చేశారన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల ప్రధాన కా ర్యదర్శి సాయినాథ్, విక్రమ్, రామచంద్రయ్య, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య భద్రత ప్రతీ ఒక్కరికి ఎంతో ముఖ్యం

వనపర్తి టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ కార్యాలయంలో పని చేసే ప్రతిఒక్క కార్మికుడికి ఆరోగ్య భద్రత ఎంతో ముఖ్యమని మునిసిపల్ శాని టరీ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మునిసిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు పోస్టాఫీస్ ద్వారా ఇ న్సూరెన్స్ పాలసీ క్యాంపును నిర్వహించారు. కార్యక్రమంలో 21 మంది రెగ్యూలర్ ఉద్యో గులు, ఇద్దరు ఎన్ఎంఆర్ కార్మికులు, 120 మంది కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సేవ చేస్తా : గులాబీ రాణి దామోదర్



ప్రచారం చేస్తున్న గులాబీ రాణి

పెద్దమందడి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గట్ల ఖానాపురం గ్రామాభివృద్ధికి నిజాయితీగా సేవ చేస్తానని చింతకుంట గులాబీ రాణి దామోదర్ అన్నారు. మండలంలోని గట్ల ఖానాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా చింతకుంట గులాబీరాణి దామోదర్ ప్రచారం చేపడుతున్నారు. గ్రామంలో నిరంతరం ప్రజలకు సేవ చేస్తానని ప్రజలను కలిసి తెలియజేశారు. గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను అండర్ గ్రౌండ్ డ్రైనేజీగా మార్పు చేయడంతో పాటు సీసీ రోడ్లు, ప్రతీ విద్యుత్ స్తంభానికి వీధి లైట్లు ఏర్పాటు చేసి గ్రామాన్ని ఆదర్శంగా మారుస్తానని చెప్పారు. నేను 25 ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎంతో మంది పేద విద్యార్థులను తీర్చి దిద్దానని, అలాగే మన గ్రామంలోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రధాన వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. బ్యంగి దామోదర్ గతంలో గ్రామ ప్రజలందరికి అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవ చేసినట్లు గుర్తు చేశారు. ఎన్నో వందల సంవత్సరాల క్రితం నిర్మించిన దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి వృద్ధులకు వితంతువులకు పెన్షన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ అందేలా చూస్తానన్నారు.

గ్రామ అభివృద్ధే నా లక్ష్యం : కర్రోళ్ల స్వప్న భాస్కర్



ఎన్నికల ప్రచారం చేస్తున్న అభ్యర్థి స్వప్న భాస్కర్

గోపాల్‌పేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఎన్ని అడ్డంకులు ఎదురైనా.. గ్రామాన్ని అభివృద్ధిపై తీసుకెళ్తానని సర్పంచ్ అభ్యర్థి కర్రోళ్ల స్వప్న భాస్కర్ అన్నారు. గోపాల్‌పేట గ్రామ పంచాయతీ అభ్యర్థిగా స్థానిక ఎన్నికల్లో ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి ఊరు రుణం తీర్చుకుంటామని అన్నారు. గ్రామంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో విస్తృతంగా సర్పంచ్ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి కర్రోళ్ల స్వప్న భాస్కర్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో తనకు విజయాన్ని అందిస్తే గ్రామాన్ని అభివృద్ధిపై తీసుకెళ్తానన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసి నూతన సీసీ రోడ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్ర తీ ఇంటికి తాగునీరు వెళ్లేలా చేస్తూ.. గ్రామంలో ప్రతి వీధికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతీ స్తంభం నికి వీధీ దీపాలు వెలిగేల చూస్తామన్నారు. ఇప్పటికే పది సంవత్సరాలుగా గ్రామం శ్మశానవాటికలో నూతనంగా బోర్, మోటార్లు, విద్యుత్ లైన్లు, రేకుల షెడ్లు గ్రామం మృతిచెందిన కుటుంబాలకు, పేద విద్యార్థులకు, నిరుపేదలకు ఆర్థిక సాయం చేస్తామన్నారు. గ్రామం నూతనంగా మూడు తాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు అందేలా చుస్తామన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికి అందేలా చూస్తామన్నారు.